www.suryaa.com
నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
22 బుధవారం, మే 2024 పేజీలు: 08

# కాయ్ రాజా కాయ్...!

## ఎన్నికల ఫలితాలపై భారీ బెట్టింగ్



బద్వేలు మేజర్‌న్యూస్: పోటాపోటీగా సాగిన సార్వత్రిక ఎన్నికలలో నేతల భవిష్యత్తును నిర్ణయించే ఫలితాలు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉన్నాయి నాలుగో తారీఖు కౌంటింగ్ అనంతరం వెలుపడే ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్ రాయిల్లు జోరుగా పందాలు కడుతున్నారు ఏ నలుగురు గుమి కూడిన నేతల భవిష్యత్తును ఊహించి పందాలు కాయ డం సర్వసాధారణం అంశంగా మారింది ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల కథ ఎలా ఉన్నా పందెం రాయుళ్లు మాత్రం పోటాపోటీగా వేల నుంచి లక్షల వరకు పంద్యాలు కాస్తున్నారు ప్రధానంగా రాష్ట్రంలో రాబోయే పార్టీపై ఈ పందాలు జోరుగా సాగుతున్నాయి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సాధారణ పౌరుల నుండి చోటా మోటా నాయకుల వరకు తమకు శక్తికి మించే పంద్యాలు కాస్తున్నారని చెప్పవచ్చు ఓటింగ్ సరళి కూటమి వల్ల లాభనష్టాలు జగన్ పటిస్తున్న సంక్షేమ మంత్రం తదితర అంశాలను ప్రాతిపదిగ్గా తీసుకొని జోరుగా పందాలు కాస్తున్నారు మరి కొంతమంది మండలాల వారీగా ఏ పార్టీకి అత్యధిక ఓట్లు వస్తాయి అనే అంశం దగ్గర నుండి ఏ బూతులో ఎంత మెజారిటీ వస్తుందని 4లో

## త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

### కరువు మండలాల్లో ఉపాధి పనుల కల్పన పై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్ :వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి వివరించారు. మంగళవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయం నుంచి విద్యుత్ సరఫరా, ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ నీటి సరఫరా ద్వారా తాగునీటి ఎద్దడి నివారణ, శాంతి భద్రతలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో రాయచోటి, సుండుపల్లె తంబళ్లపల్లె, పెద్దమండెం, బి కొత్తకోట, రామసముద్రం, పీలేరు నియోజకవర్గాలలో 13 మండలాలలో త్రాగునీటి సరఫరా జరుగుతోందని ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున బోర్ వెల్స్, హ్యాండ్ పంప్స్ రీఛార్జ్ పునరుద్ధరణ పనులను పర్యవేక్షణ చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉపాధి పనులను విరివిగా చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులకు సూచించారు. ముఖ్యంగా కరువు మండలాలలో ప్రత్యేక దృష్టి 6లో

## తగ్గిన మామిడి దిగుమతి



### -వ్యాపారం పై తీవ్ర ప్రభావం - 30 ఏళ్లుగా లేని పరిస్థితి
### - రైతులు ఆందోళన -వెలవెలబోతున్న యార్డు

రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా ఉద్యానవన పంటల సాగులో ప్రసిద్ధి. ముఖ్యంగా మామిడి పంట అత్యధికంగా సాగు చేస్తుంటారు.ఈ ఏడాది మామిడి సాగు చేసిన రైతుల పరిస్థితి ఆశాజనకంగా లేదు. వాతావరణ ప్రభావ పరిస్థితులు అనుకూలించక పోవడం వల్ల మామిడి పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం చూపాయి. 30 ఏళ్లుగాఇలాంటి పరిస్థితులు చూడలేదని రైతన్నలు వాపోతున్నారు. పంట దిగుబడి తగ్గడంతో మామిడి వ్యాపారం పై తీవ్ర ప్రభావం చూపి మార్కెట్ కుప్ప కూలి పోయింది. విజయవాడ మ్యాంగో మార్కెట్‌లో కూడ ఇలాంటి పరిస్థితే వుందని మామిడి వ్యాపారులు రైతులు పేర్కొంటున్నారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో దాదాపుగా 55 వేల ఎకరాల్లో మామిడి పంట సాగు అవుతోంది. ఒక్క రైల్వేకోడూరులోనే మామిడి కాయలు వ్యాపారం చేసే 80 మండీలు వున్నాయి. ఈ ప్రాంతంలో బేనిషా, తోతాపురి, నీలం, అంటు మామిడి, పునాస, పోలూర, రుమాణి, పులిహోర, ఖాదర్ ,హిమాన్ పసంద్ తదితర మామిడి రకాల కాయలు పండిస్తారు. వర్షాలు రావడంతో పూతలు బాగా వచ్చి కాయాలు బాగా వస్తాయని రైతులు ఎంతో ఆశపడ్డారు. వారు ఆశించిన దానికంటే భిన్నంగా పూత ఆలస్యంగా ఎక్కువ వచ్చింది. మంచు, వర్షం,మబ్బులు, వాతావరణం మార్పులు కారణంగా పూత చాల వరకు నిలబడలేదు. దీంతో కాపు పై తీవ్ర ప్రభావం చూపింది. మామిడి చెట్లకు పూత,పిందె, కాయ, కోత దశలు ఎంతో కీలకం. సాధారణంగా నవంబరు నుంచి పూత రావడం ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి మాసం పూర్తయిన తర్వాత పూత ప్రారంభమైంది. కొన్ని రకాల చెట్లలో అసలు పూత రాలేదు. దీంతో పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం చూపింది. సాగు అయిన మామిడి పంటలో 50 శాతం మంగుతో దెబ్బతింది. కడప నుండి ఉమ్మడి చిత్తూరు జిల్లా చంద్రగిరి వరకు పంటే లేదు. గతంలో మార్చి చివరి వారం నుండే మామిడి పంట మార్కెట్ లో వచ్చేవి. పంట దిగుబడి తక్కువ కారణంగా ప్రస్తుతం ఏప్రిల్ చివరి వారం నుండి మామిడి మార్కెట్ లోకి వచ్చింది. ప్రతికూల పరిస్థితులు మామిడి పంట పై తీవ్ర ప్రభావం చూపింది. గత 30 సంవత్సరాలుగా ఇలాంటి పరిస్థితులు చూడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 100 ఎకరాల మామిడి తోట లో 100 కేజీల మామిడి కూడ లేదని రైతులు వాపోతున్నారు. మామిడి పంట దిగుబడి తగ్గడంతో వ్యాపారం కుప్పకూలి పోయింది. ఇప్పటికే రైతులు, వ్యాపారులతో కిట కిటలాడాల్సిన మార్కెట్ వ్యాపారాలు లేక బోసి పోతున్నాయి. డిసెంబరు నుంచి చెట్ల పూత పూసి ఏప్రిల్ నెల నుంచి విరివిగా కాయలు కాసి వ్యాపారం పెద్ద ఎత్తున జరిగేది. అటువంటి వ్యాపారం ఒక్కసారిగా కుదేలైంది. దీనికి కారణం ఇతర రాష్ట్రాల్లో మామిడి కాయలు విరివిగా కాపు కాయ డం, రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాల్లో తక్కువ మామిడి దిగుబడి రావడమేనని వ్యాపారులు పేర్కొంటున్నారు. వాతావరణ ప్రభావంతో 8లో

## ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



కమలాపురం మేజర్‌న్యూస్: జూన్ నెల 4 న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. కమలాపురం నియోజకవర్గ కౌంటింగ్‌కు సంబంధించి చేపట్టాల్సిన బందోబస్త్ ఏర్పాట్లపై మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అధికారులతో సూక్ష్మ స్థాయిలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ కౌంటింగ్ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ఎక్కడెక్కడ, ఎవరు, ఎలా విధులు నిర్వహించాలో ఆదేశాలిచ్చారు. కౌంటింగ్ నేపథ్యంలో జూన్ నెల 1 నుండి 6 వరకూ ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎస్.పి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే రాజకీయ నేతల గృహనిర్బంధాలు, జిల్లా బహిష్కరణ అమలు చేయడం జరుగుతుందని ఎస్.పి వివరించారు. ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే వారిపై కూడా నాన్ బెయిలబుల్ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. సమావేశంలో కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్, నియోజకవర్గ నోడల్ అధికారి, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్. సుధాకర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.రాజు, కమలాపురం సి.ఐ రామకృష్ణారెడ్డి, సి.కె దిన్నె సి.ఐ శంకర్ నాయక్, కడప రూరల్ సి.ఐ నాగరాజు, చెన్నూరు సి.ఐ పార్థసారథి, ఎస్.ఐ లు హృషికేశవ రెడ్డి, వెంకటరమణ, వెంకటరెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు.


### పీలేరులో గెలుపుపై

## ఎవరి ధీమా వారిదే



పీలేరు మేజర్‌న్యూస్ : ఈనెల 13వ తేదీన జరిగిన ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలోని అభ్యర్థుల గెలుపు పై ఎవరి ధీమా వారికి ఉంది. ఇక్కడ ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సైకిల్ గుర్తుపై వైసీపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి ఫ్యాన్ గుర్తుపై పోటీ చేశారు. వీరిద్దరి మధ్య ప్రధాన పోటీ ఉన్నది. ఇతర పార్టీ వారు పోటీ చేసిన ఎవరు పట్టించుకోలేదు. వీరిద్దరి కుటుంబాలకు సుమారు 75 సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉంది. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తండ్రి నల్లారి అమర్నాథరెడ్డి కాంగ్రెస్ పార్టీ 7లో

# కోడూరు గెలుపు పై సర్వత్రా ఉత్కంఠత



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండ లం కోడూరు శాసనసభ ఎన్నిక లలో విజయం ఎవరిని వరిస్తుందో అని సర్వత్ర ఉత్కంఠత నెలకొన్నది కేవలం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మాత్రమే తమ ను గెలిపిస్తాయని ధీమాలో వైసీపీ నాయకత్వం ఉంది వైసీపీలో అంతర్గత కలహాలు ఆ పార్టీ విజ యా నికి అవరోధాలుగా నిలిచాయని ప్రజలు ఆరోపిస్తున్నారు కొంతమంది నాయకుల ప్రవర్తనే అందుకు కారణమని విశ్వస నీయ సమాచారము ప్రతి ఓటు కీలకమైనది విజయం కోసం పరితపిస్తూ ఎండనక వాననక గాలనగా తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు ఉమ్మడిగా ప్రయత్నం చేసి కార్యకర్తలు సరిహద్దులు సైనికులు యుద్ధంలో ఎలా పోరాడు తారు సాధారణ ఎన్నికలలో అయినటువంటి శాసనసభ ఎన్నికలలో ప్రతి కార్యకర్త పార్టీని గెలిపించు కోవాలని ఆ స్థాయిలో పోరాడారు కొంత మంది యువ నాయకులు చిట్వేలి మండలంలో అంతా తనై ప్రతి కార్యకర్తను వదులు కోకుండా వారు చేసిన ప్రయత్నం కచ్చితంగా ఆ పార్టీ విజయం సాధిస్తుందని అలా నియోజకవర్గ మొత్తం కూడా ఓ సామాజిక వర్గం 90% పూర్తిగా మద్దతు లభించిందని దానికి తోడు తెలుగుదేశం ప్రభుత్వానికి బలమైన కేడర్ ఉండడం బిజెపి తోడు కావడం విజయం నల్లేరు మీద నడకని విశ్లేషకుల అభిప్రాయము ప్రతి టిబంకులో కార్యాలయాలలో గ్రామాలలో ఎవరు గెలుస్తారు అని చెవులు కోరుకుంటున్నారు కచ్చితంగా విజయం ఎవరిది అనేది జూన్ 4వ తేదీ వరకు ఎదురు చూడాల్సిందేనని తెలుస్తుంది మొత్తం మీద కొరముట్ల గెలుపుకు బ్రేకులు పడతాయా లేక ఐదవ సారి విజ యం సాధి స్తారా రాయలసీమలోనే జనసేనకు కేటాయించిన సీట్లలో తిరుపతి కోడూరు కోడూరు నియోజక వర్గంలో గెలుపు సాధించి పవన్ కళ్యాణ్‌కు ఉమ్మడి పార్టీలో కూటమి గిఫ్టుగా ఇస్తుందా వేచి చూడాలి

# ఉరి వేసుకుని ఎలక్ట్రీషియన్ ఆత్మహత్య

## యజమాని మృతితో వీధిని పడ్డ కుటుంబం



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : ఉరి వేసుకుని ఎలక్ట్రీషియన్ ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మదనపల్లె లో మంగళవారం సాయంత్రం కలకలం రేపింది. ఆత్మహత్యకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు తాలూకా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోళ్ల బైలు పంచాయితీ, బాబు కాలనీలో కాపురం ఉంటున్న హైదరవల్లి కుమారుడు షేక్ మహబూబ్ బాషా( 30 ) స్థానికంగా ఎలక్ట్రిషన్ వర్క్ చేస్తూ భార్య భాను తన ఇద్దరు పిల్లల్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం మద్యం అతిగా తాగి ఇంటికి వచ్చాడు. కుటుం బీకులతో గొడవ పడి ఇంట్లో ఉన్న తాడుతో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. భార్య కుటుంబీకులు గమనించి బాధితున్ని ఉరి నుంచి తప్పించారు. అనంతరం ఆటోలో వెంటనే చికిత్స కోసం స్థానిక జిల్లా ఆస్పత్రి అత్యవసర విభాగానికి తరలించారు. ఆస్పత్రిలోని డాక్టర్లు పరీక్షించి మహ బూబ్ బాషా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. ఇంటి యజమాని మృతి తో ఇక మాకు దిక్కవరు అంటూ భార్యా పిల్లలు బంధువులు కన్నీరు మున్నీరు గా విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. ఘటనపై మదనపల్లి తాలూకా సిఐఎన్ శేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తిరుపతి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసిన కొరముట్ల

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ తిరుపతి పట్టణంలోని తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా మంగళవారం ఉదయం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డితో కలిసి రైల్వే కోడూరు శాసనసభ్యుల కొరముట్ల శ్రీనివాసులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఎంపీటీసీ జనార్దన్ రాజు, రాజేంద్ర పాల్గొన్నారు.

# మామిడి చెట్లను నరకడం అమానుషం



చక్రయపేట మేజర్ న్యూస్:- చక్రాయపేట మండలం లోని మారెళ్ళ మడక గ్రామంలో మామిడి చెట్లను నరకడం అమానుషమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ఆ గ్రామానికి చెందిన బొజ్జ పార్థసారథిరెడ్డి, వాసుదేవరెడ్డి, యోగాంజనేయరెడ్డి లకు సంబంధించిన మామిడి తోటల్లో దాదాపు 120 చెట్లను గుర్తు తెలియని దుండగులు నరికారు. ఈ నేపథ్యంలో తులసిరెడ్డి మామిడి తోటల్లో నరికిన చెట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని విమర్శిం చారు. దాదాపు రూ. 8 లక్షల మేర నష్టం వాటిల్లిందని, ఇది చాలా దుర్మార్గ మైన చర్య అన్నారు. దుండగులను తక్షణమే గుర్తించి చట్టపరమైన కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి దుర్ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అమీరుద్దీన్



రామాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రామాపురంలోని శాఖ గ్రంథాలయాన్ని మంగళ వారం ఉమ్మడి కడప జిల్లా గ్రంథాలయ సంస్థ కార్య దర్శి అమీరుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా గ్రంథాలయం లోని పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా శిక్షణ శిబిరాలను పరిశీలించారు. ప్రతిఏటా విద్యార్థులకు పాఠశాల లు సెలవులు ఇచ్చిన దృష్ట్యా వారి సమయాన్ని వృధా చేసుకోకుండా ఉండేం దుకు స్థానిక గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని చెప్పారు. గ్రంథాల యా ల్లో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని అంతేకాకుండా మేగజైన్లు దినపత్రికలు. వారపత్రికలు. అందుబాటులో ఉంటాయని తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయాలకు రావడం వల్ల అక్కడున్న పుస్తకాలు చదివితే తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# నరసింహ స్వామికి విశేష పూజాలు



పుల్లంపేట, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం పుల్లంపేట మండల కేంద్రంలో నరసింహ జయంతి సందర్భముగా రేపటి రోజున పుల్లంపేటలోని మెయిన్ బజార్ నందు వెలసి వున్న శ్రీ సాయిబాబా దేవ స్థానం నందు శ్రీ ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహ స్వాముల వారికి ఉదయం పంచమృత అభిషేకములు విశేష పూజా కార్య క్రమంలో జరుగును. సాయంకాలము స్వామి వారు గ్రామ ఉత్సవమునకు ఊరేగింపుగా వచ్చెదరు అని పెంచలకోన పాదయాత్ర బృందం అధ్యక్షులు వేలూరు నరసింహ కుమార్ తెలిపారు.

# రైతులు వేరుశనగ విత్తన కాయలు కోసం నమోదు చేసుకోండి

## మండల వ్యవసాయ అధికారి నాగమణి

రామాపురం మేజర్ న్యూస్ : ఖరీఫ్ సీజన్ కి సంబంధించి మండలం లోని 13 గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులకు 40 శాతం సబ్సిడీతో విత్తనపు వేరుశనగ కాయలు పంపిణీ చేస్తున్నట్లు రామాపురం మండల వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు. రామాపురము మండలానికి కే 6 రకము 550 క్వింటాళ్లు నాగమణి 790 క్వింటాళ్లు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు ఒక బస్తా (30 కిలో) కే 6 రకము పూర్తిధర 2850కుగాను సబ్సిడీ రు.1140 ఫోను రైతుకు రు 1710 రుపాయలు చెల్లించాలని అలాగే నారయణి రకము పూర్తి ధర 2910 రూపాయలు గాను సబ్సిడీ 1164 ఫోను రైతువాట 1746 రుపాయలు చెల్లించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు రైతు పొలం విస్తీర్ణాన్ని బట్టి కాయల పంపిణీ ఉంటుందని అర్థ ఎకరా నుండి ఒక ఎకరా ఉంటే ఒక బస్తా 1 ఎకరా నుండి నుంచి 1.50 ఎకరా వరకు ఉంటే 2 బస్తాలు ఒకటిన్నర ఎకరా పైన ఉంటే గరిష్ఠంగా 3 బస్తాలు పంపిణీ చేయడం జరుగుతుందనీ ఆమె తెలిపారు కావున రైతులందరు ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు నమోదు చేసుకున్న వారికి విత్తన వేరుశెనగకాయలు పంపిణీ చేయడం జరుగుతుందని ఏవో నాగమణి తెలిపారు కావున రైతులందరు 22.05.2024 నుంచి సంబంధిత రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు

# కథలు మానసిక పరిపక్వతను పెంపొందిస్తాయి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పౌరగ్రంథాలయశాఖ ఆదేశాలమేరకు పట్ట ణంలోని బాల బాలికల, గ్రంథాలయం ఆద్వర్యంలో వసంత పేట మున్సిపల్ హైస్కూలు నందు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞ న, శిబిరంలో మంగళ వారం కేంద్రసాహిత్య అకాడమీ గ్రహీత డి.కె చదువులు బాబు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆయవవిద్యార్థులతో మాట్లాడుతూకథలు వినడం, చదవడం వలన శ్రవణం, భాషణం, పఠనం, లేఖన సామర్థ్యాలు పెంపొందు తాయని కథలులోకజ్ఞానాన్ని మంచి, చెడువిచక్షణను, నైతికవిలువ లను పెంపొందిస్తా యాని పిల్లల మానసిక వికాసానికి తోడ్పడతాయని వివరించారు. నమ్మకం, ఎలుగుపందెం, కుందేలు గర్వం, జయన్న తెలివి, మొదలగు కథలను చెప్పారు. ఉపాధ్యాయురాలు యస్. నిర్మలజ్యోతి విద్యార్థులకు మెదడుకు మేత అనే అంశంపై నీటియొక్క ఉపయోగం ప్రాముఖ్యత, నీటిని శుభ్రముగా వుంచుకోవలసిన విధానాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వైమానికదళ ఇంజనీర్ వెంకటకొండయ్య గ్రంథాలయ రికార్డు అసి సైంట్ ఇబ్రహీం సాహెబ్ ఉపాధ్యాయులు గోపీనాయక్, ఓబులేసు లు పాల్గొన్నారు.

# నేడు నరసింహస్వామి జయంతి ఉత్సవాలు



రామాపురం మేజర్ న్యూస్ ఏటా వైశాఖ శుద్ధ చతుర్దశి రోజున లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీలోని వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో. గుట్టమీద కొలువైన శ్రీమహావిష్ణు ఆలయంలో నరసింహ స్వామి జయంతి ఉత్సవాలను బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహ కులు తెలిపారు. ఉదయం ఆలయ సంప్రోక్షణ సుప్రభాత సేవ మహా గణపతి పూజ స్వస్తివాచనం పంచామృత అభిషేకాలతో పూజలు జపాలు హెూమాలు నిర్వహిస్తారు. అనంతరం భక్తులు శ్రీ మహా విష్ణు సహస్రనామ పారాయణం పూజలు మంగళహారతి రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ ఉత్సవాలను తిలకించ డానికి చుట్టుపక్కల గ్రామా ప్రజల అమ్మవారి పూజలో పాల్గొంటారు.

## కౌంటింగ్ ముగిసే వరకు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : సిఐ, ఎస్ఐ



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలం లోని ప్రజలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ ముగిసేంత వరకు ప్రతి ప్రజలు ప్రశాంతంగా ఉండాలని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు కడప జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పోరుమామిళ్ల సిఐ చిరంజీవి ఆధ్వర్యంలో కలసపాడు కాశి నాయన పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పోలీస్ సిబ్బంది సహకారం తో చింతలపల్లి గ్రామంలో నాకాబంది కవాతు మరియు గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పొరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి మాట్లాడుతూ కౌంటింగ్ ముగిసే రోజు వరకు తదనంతరం గాని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీస్ అధికారుల ఆదేశాలకు లోబడి ఉండాలని ఈ సందర్భంగా మందు గుండు సామాగ్రి ఫైర్ క్రాకర్స్ లాంటి వాటిని ఇళ్లలో ఉంచుకోవడం గాని వాటిని విక్రయించడం కానీ చేయకూడదు అలా చేసినట్లయితే చట్టా వ్యతిరేకాలకు పాల్పడిన వారిగా గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలసపాడు ఎస్సై నాగ మురళి కాశినాయన యస్ ఐ పోరుమామిళ్ల యస్ ఐ ,మల్లికార్జున రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒరిస్సా రాజధాని భువనేశ్వర్‌లో తెలుగువారికి అవమానం

సుండుపల్లె మేజర్ న్యూస్ ఒరిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లింగమ్ రాజు శివుని టెంపుల్‌లో తెలుగువారికి అవమానం జరిగింది. సోమవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ కు చెందిన వేలాది మంది భక్తులు రాత్రి నుండి స్వామివారి దర్శనం కోసం మంగళవారం తెల్లవారుజాము నుండి స్నానాలు చేసి గుడి దగ్గరకు వెళ్లగా అక్కడ అర్చకులు 6 గంటలకు అని చెప్పి వేలాది మంది భక్తులను ఉంచారు. ఆరున్నర గంటలైనా భక్తులకు దర్శనానికి అను మతించకుండా ఒక్కొక్కరు 100 రూపాయలు చెల్లిస్తేనే దర్శనానికి అనుమతి స్వామిని పూజారులు తెలియజేయడంతో భక్తులు అరగంటసేపు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. దీంతో రద్దీ పెరగడంతో తోపులాటతో భక్తులు ఇబ్బం దులు పడుతున్న అక్కడి పూజారులు పోలీసులు పైశాచిక ఆనందం పొందారు చిన్న పిల్లలు వృద్ధులు కింద పడిపోయిన పట్టించు కోకుండా దర్శనానికి అనుమ తించలేదు దీంతో పలువురు భక్తులు దర్శనం లేకుండానే వెను తిరిగారు వేల కిలోమీటర్ల నుంచి ఆంధ్రప్రదేశ్ నుండి నాలుగు మూలల నుండి వచ్చి దర్శనం లేకపోవడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒరిస్సా ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకొని భక్తులకు స్వామి వారి దర్శనానికి భక్తులకు సౌకర్యం కల్పించాలని పలువురు కోరారు.



## జలగల్లాగా రక్తాన్ని పీల్చుతున్న వడ్డీ వ్యాపారస్తులు

పీలేరు మేజర్ న్యూస్ పీలేరు నియోజకవర్గంలోని వడ్డీ వ్యాపారస్తులు పేదల రక్తాన్ని జలగల్లాగా పీల్చుతున్నారు. ఈ వడ్డీ వ్యాపారం ఐదు రకాలుగా ఉన్నాయి. బంగారం కుదువపై మొదటి ప్రాధాన్యం, భూములు, ఇండ్లు ప్లాట్లకు రెండో ప్రాధాన్యం, పూచికత్తు బాండ్లపై మూడవ ప్రాధాన్యం, బంగారు నగల కుదువపై అన్ని బ్యాంకులతో పాటు ప్రభుత్వ లైసెన్సులు పొందిన పాన్ బ్రోకర్లు ఉన్నారు. వీరు నిబంధనల మేరకు వడ్డీలు వసూలు చేస్తుంటారు. గడువు తీరిన తర్వాత బ్యాంకర్లు పాన్ బ్రోకర్లు రెన్యూవల్ చేస్తుంటారు. భూములు ఇండ్లు ప్లాట్లను గడువు తోటి మూడు నుండి ఐదు రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కూచికత్తుపై ఇస్తున్నవారు మూడు నుండి పది రూపాయల వరకు వడ్డీ వసూలు కూరగాయ వ్యాపారస్తులకు, తోపుడు బండి వ్యాపారస్తులకు చిల్లర కొట్టు వ్యాపారస్తులకు, ఒంటెద్దు బండ్లు హమాలీలకు తెల్లవారితో డబ్బులు ఇచ్చి సాయంత్రం వసూలు చేస్తుంటారు. వీరి నుండి ప్రతి దినం నూటికి పది రూపాయలు వంతు వసూలు, మరి కొంతమంది ఫైనాన్స్ పేరుతో నూరు రోజులు గడువుతో నూటికి పది రూపాయలు వడ్డీ ముందుగానే తీసుకొని మిగిలిన పైకం ఇస్తూ ప్రతి దినం సాయంత్రం వారి ఇండ్ల వద్దకు వ్యాపార కేంద్రాల వద్దకు వెళ్లి వసూలు చేస్తుం టారు. ఇలా వడ్డీ వ్యాపారస్తులు పేదవారి రక్తాన్ని జలగల పిలుస్తున్నారు. వీరి వడ్డీ వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతున్నది అడిగేవారు లేరు. ఈ నియోజకవర్గంలో ఇలాంటి వ్యాపారాలు కోట్ల రూపాయలలో సాగుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం బ్యాంకుల ద్వారా పూచికత్తులేని చిరు వ్యాపారస్తులకు 20వేల నుండి లక్ష రూపాయల వరకు రుణాలు ఇస్తున్నామని ప్రకటన చేస్తున్నారు అయితే ఇంతవరకు ఎవరికీ ఇవ్వని కారణంగా పేదలు వడ్డీ వ్యాపారస్తులపై ఆధారపడుతున్నారు .వడ్డీ వ్యాపారస్తుల వత్తిడి వల్ల ఎంతోమంది మానసికంగా కృంగిపోతున్నారు. ఒక దశలో ఆత్మహత్యలు కూడా చేసుకునే ఆస్కారం కూడా ఉంది.

## అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

### రూరల్ సీఐ విక్రమ సింహా



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు గోపవరం మండలాల అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం రూరల్ సీఐ విక్రమ సింహా రూరల్ ఎస్సై రవికుమార్ శాంతి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల ఫలితాలు దృష్ట్యా ఎటువంటి అల్లర్లు సృష్టించరాదని ఎలక్షన్ కోడ్ నియమాలు పాటిస్తూ శాంతికి సహకరించాలని కోరారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు బద్వేలు గోపవరం మండలాల నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు

## సగిలేరు నదిపై బ్రాహ్మణపల్లె, చెన్నుపల్లె రోడ్డు బ్రిడ్జి నిర్మాణం కలేనా?

### పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం





కలసపాడు: మేజర్ న్యూస్ : కలసపాడు మండలం నందలి పాత రామాపురం సమీపంలో సగిలేరు పై బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు గురించి గత ఏడాది కాలంగా ఎదురు చూస్తున్న కలసపాడు మండల ప్రజలు వ్యవసాయ దారులు రైతులు ఎంతోఆశ తో ఎదురు చూస్తున్నప్పటికి ,ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించు కోవడం లేదని స్థానికులు అవేదన వెళ్ళబుచ్చడంజరిగింది. అయితే పాలక ప్రభుత్వ%శీ%, అధికారులు ప్రజా ప్రతినిధులు గత ఏడాది కాలంగా ఎదురు చూస్తున్న రైతులకుఎలాగైనా సగిలేటి మీద బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉంటామని ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తమ మాటల గురించి వివరించడం ప్రభుత్వ అధికారులవంతైంది.ఇటీవల కాలంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలానికి విచ్చేసిన వారందరికీ స్థానిక ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజా ప్రతినిధులకు తెలియజేశారు. ఎంతైనా ప్రభుత్వ అధికారులు పట్టించు కోలేదన్న విషయం పై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రజలు వ్యవసాయ దారులు రైతులు., వ్యాపారస్తులు, వాహన చోదకులు బాటసారులు, అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై మండలంలో అతి ముఖ్య మైన బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచి రైతులకు న్యాయం చేయాలని,మండల కేంద్రమైన కలసపాడు నుండి 15 కిలో మీటర్లు పైగా దూరంలో ఉంటున్న గ్రామాలకు సంబంధించి చెన్నుపల్లె ,గోపవరంపల్లె, బ్రాహ్మణపల్లె గ్రామాల నుండి ప్రజలు ప్రయని%శీ%చాలంటే ఎన్ని అవస్థలు పడుతున్నారో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకే ఎరుకని వారు వాపోతున్నారు. మండలంలోని కలసపాడు పుల్లా రెడ్డి పల్లె నుండి చెన్నుపల్లెకు 15 కిలో మీటర్లు కాగా,పుల్లారెడ్డిపల్లె నుండి చెన్నుపల్లెకు13 కిలోమీటర్లుంది, రాజుపాలెం నుండి 10 కిలో మీటర్లు ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో ఓ వైపు ఎన్నికల రణరంగం,మరో వైపు చెన్నుపల్లె,బ్రిడ్జి నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నారని,బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి ఎన్నికల కమిషన్ ఒప్పుకుంటుందా అని ఇది నిజమా లేక కలా అని రైతన్నల మనస్సులో గుబులు పుట్టించే మాట,ఇది నిజమా ?

ఎన్నికల ప్రచారమా?అని కూడా ప్రజలు మాట్లాడ కుండా మౌనంగా ఉండిపోయారు. ఏది ఏమైనా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్న అధికారులు రైతుల చిరకాల కోరిక మేరకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టి త్వరలో రాకపోకలకు ఆటంకం లేకుండా చేసి రైతులను ఆదుకోవాలని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## శాశ్విత నిత్యాన్నదాన పథకానికి లక్ష రూపాయలు విరాళం



చక్రాయపేట మేజర్ న్యూస్ : చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రం లో శాశ్వత నిత్యాన్నదాన పథకానికి కొండాపురం మండలం తాళ్ళ ప్రొద్దుటూరు వాసి దెద్దుల నాగేశ్వర రెడ్డి, సతీదేవి కుటుంబ సభ్యులు మంగళవారం1,00, 116 రూపాయలు విరాళం ఆలయ అధికారులకు అందజేశారు. వీరికి ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మెన్ కావలి క్రిష్ణ తేజ తెలిపారు.

# ఎగ్జిబిషన్ చిన్నారులకు ఫన్ మిషన్

## రాజంపేటలో అలరిస్తున్న ఎగ్జిబిషన్
## ఆహ్లాదకరంగా గడుపుతున్న ప్రజలు
## ఖర్చు ఎక్కువైనా వినోదానికి పెద్దపీట
## అందరినీ అలరిస్తున్న వసుంధర ఎగ్జిబిషన్



రాజంపేట, మేజర్ న్యూస్‌బీ చిన్నారులకు ఎగ్జిబిషన్ అంటే ఎంత ఇష్టమో చెప్పలేం. తల్లిదండ్రులు ఎన్ని బొమ్మలు కొనిచ్చినా, ఇంట్లో ఎన్ని సదుపాయాలు కల్పించినా ఒక్కసారి ఎగ్జిబిషన్కు తీసుకువెళ్తే ఆ చిన్నారులు చేసే అల్లరిని చూసి తల్లిదండ్రులు కూడా ముచ్చట పడుతుంటారు. అలాంటి ఎగ్జిబిషనే రాజంపేటలో ఏర్పాటు కావడంతో సాయంకాలం అయితే చాలు చిన్నారులు ఉన్న తల్లిదండ్రులు ఎగ్జిబిషన్ వైపు మొగ్గు చూపుతున్నారు. రాజంపేటలో నెలకొల్పిన వసుంధర ఎగ్జిబిషన్ చిన్నారులకు మాత్రం ఫన్ మిషన్ గా తయారయింది. లోపల ఉన్న పక్షులు, వివిధ రకాల డిజైన్లతో లోపలికి వెళ్లేవారు అక్కడే నిలబడి సెల్ఫీలతో హొరెత్తిస్తున్నారు. అలాగే వినోదాన్ని పంచేందుకు గన్ షూట్ తో పాటు వివిధ రకాల ఆటలు కూడా ఉన్నాయి. ఇక లోపలికి వెళితే తినేందుకు రకరకాల తినుబండారాలతో పాటు, శీతల పానీయాలను కూడా అందుబాటులో ఉంచారు. ఇక జాయింట్ వీల్, ట్రైన్ తో పాటు అనేక రకాల వినోద సౌకర్యమైన ఆటలు, తిరిగేందుకు పలు రకాల విధానాలు ఎగ్జిబిషన్లో అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం రాజంపేటలో చిన్నారులు, తల్లిదండ్రులతో పాత బస్టాండ్లో ఉన్న ఎగ్జిబిషన్ కళకళలాడుతుంది.

### రేట్లు మాత్రం ఎక్కువే,,

రాజంపేటలో నెలకొన్న ఎగ్జిబిషన్లో రేట్లు మాత్రం సామాన్యులకు అందుబాటులో లేకుండా ఉన్నాయి. మధ్యతరగతి వారికి ఇద్దరు పిల్లలుంటే ఎగ్జిబిషన్ కి వెళ్లాలంటే తడిసి మోపిడయ్యే పరిస్థితి. ఎంట్రీ ఫీజు 50 రూపాయలు ఉన్నా, లోపల ఎటువంటి మిషన్లో ఎక్కడ అన్న ఒక్కొక్క మనిషికి 100 రూపాయలు వసూలు చేస్తుండడంతో సామాన్యులకు సామాన్యులకు భారమవుతుంది. అలాగే తినుబండారాలు కూడా బయటతో పోలిస్తే మూడు రేట్లు అధికంగా ఉండడంతో ఒక ఫ్యామిలీ వెళ్లాలంటే కనీసం వేల రూపాయలు ఖర్చయ్యే పరిస్థితి. మొత్తానికి వినోదం కావాలంటే భారీగానే వదిలించుకోవాలని పరిస్థితి. ఒకవైపు ఎగ్జిబిషన్, మరోవైపు ఖర్చు మరి వేర్ ఇస్ వేసుకుని ఒకసారి మాత్రం ఎగ్జిబిషన్ ని చూసేయవచ్చు.





# సతీ సమేతంగా పల్లకి ఎక్కిన చెన్నకేశవుడు

## వైభవంగా సాగుతున్న వాహన సేవలు



రాజుపాళెం,మేజర్ న్యూస్: వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి వాహన సేవలో భక్తులు తరిస్తున్నారు. మంగళవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి పల్లకిలో ఊరేగించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులు స్వామివారి పల్లకిని మెసుకుంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు అలాగే రాత్రి సింహ వాహనంపై సతీ సమేతంగా శ్రీ చెన్నకేశవ స్వామి గ్రామోత్సవం కన్నుల పండుగగా జరిగింది సాంప్రదాయబద్ధంగా చత్రం చేత పట్టుకుని దేవస్థానం పరివారం వెంటరాగా మంగళ వాయిద్యాల నడుమ స్వామివారు ఆలయ మాడవీధుల్లో తిరిగారు. ఈ గ్రామోత్సవంలో శాశ్విత ఉభయ దారుల కుటుంబ సభ్యులు భక్తులు పాలుపంచుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బుక్క సముద్రం జగదీశ్వర రెడ్డి కార్య నిర్వహణ అధికారిబి.వి నరసయ్య దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు



# జోరుగా పందేలు...!

## టీడీపీ, వైసీపీ గెలుపోటములు, మెజార్టీపై విడివిడిగా పందేలు

వీరబల్లి మేజర్ న్యూస్ : ఎన్నికల ఫలితాలపై మండలంలో జోరుగా బెట్టింగులు జరుగు తున్నాయి. ఈ బెట్టింగులు ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపిక నుంచే ఆరంభమయ్యాయి. నియోజక వర్గానికి అభ్యర్థి ఎవరనేది మొదటిగా పందేం కాయగా.. టిక్కె ట్ వచ్చాక ఎవరి గెలుపు ఎలా ఉంటుందనేది రెండో దశగా చెప్పవచ్చు. ఎన్నికల పోలింగ్ ముగిశాక పార్టీల విజయాలపై బెట్టింగులు మరింత ఊపందుకున్నాయి. ప్రధాన పార్టీల అభిమానులు, ఇతర రంగాల వ్యాపారులు కూడా లాభాపేక్షతో బెట్టింగులు కాస్తున్నారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ వర్గీయులు.. వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ సానుభూతిపరులు బెట్టింగులు పెడుతున్నారు. అంతేకాకుండా టీడీపీకి ఎన్ని సీట్లు వస్తాయి, వైసీపీకి ఎన్ని వస్తాయి, టీడీపీకి మెజార్టీ ఎంత, వైసీపీకి ఎంత, 2019 ఎన్నికల కన్నా ఇప్పుడు మెజార్టీ పెరుగుతుందా, తగ్గుతుందా అన్న విష యాలపై మండల వ్యాప్తంగా చర్చలు మొదల య్యాయి. అదే సమయంలో జిల్లాలో ఎన్నిస్థానాలు టీడీపీ ఎన్ని, వైసీపీ ఎన్ని గెలుచుకుంటుంది అన్న దానిపై పందేలు మొదలయ్యాయి. వివరాల్లోకెళితే..ఉదయం లేచింది మొదలు తిరిగి పడుకునే వరకు వీరబల్లి లో జరిగే పందేలపై, చర్చలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా పందేలు కాసే వారు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ విస్తృతంగా ప్రచారం నిర్వహించి సంక్షేమ పథకాలు చెప్పడం, ముఖ్యంగా పెన్షన్, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ల్యాండ్ టైటలింగ్



యాక్టు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛను అని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో ప్రజలు ఎలా స్పందించి ఓట్లు వేసి ఉంటారు, దీంతో ఎంత మెజార్టీ వస్తుందన్న దానిపై వైసీపీలో టీడీపీ బీజే

# కాయ్ రాజా కాయ్...!

మొదటిపేజీ తరువాయి

అంశం పైన కూడా పందెం రాయలు దృష్టి కేంద్రీకరించడం సర్వత్ర కనిపిస్తుంది పందెం రాయుళ్లు ఒక పెద్ద మనిషిని ఎంపిక చేసుకొని ఏ పార్టీ వారు ఆ పార్టీ గెలుస్తుందని సదరు పెద్దమనిషి సమక్షంలో నగదు ఉంచి పందెం కాస్తుండగా మరి కొంతమంది అగ్రిమెంట్ పేపర్లపై ఒప్పందాన్ని రాసుకుని పందాల బరిలో నిలుస్తున్నారు.బద్వేలు నియోజకవర్గం ఫలితం మాత్రం ఏకపక్షంగా ఉందని పందెంపై బెట్టింగ్ రైలు అనాసక్తిని ప్రదర్శిస్తుండగా మోదీ అమిత్ షా వంటి జాతీయ నాయకుల వ్యాఖ్యానాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం గద్దెనెక్కుతుందని జోరుగా పందాలు కడుతున్నారు ప్రస్తుతం పలు దినపత్రికలలో చానళ్లలో సోషల్ మీడియాలలో వైరల్ అవుతున్న ప్రచారాలను క్షుణ్ణంగా పరిశీలించి తమ తమ అనుభవాలను రంగరించుకుని పందెం రాయుళ్లు పోటీ పడుతున్నారు రాయలసీమ ఫలితాలపై ఎన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు గెలుస్తాయంటూ ప్రత్యేకంగా పంద్యాలు కాయడంతోపాటు కుల సమీకరణలు ఓటింగ్ జరిగిన తీరు ఎన్నికల ముందు మారిన పలు అంశాలను పరిగణలోకి తీసుకొని రాయలసీమ మినహాయించి ఒంగోలు నుండి విశాఖ వరకు కాపు కమ్మ కులస్తుల కూటమి ప్రభావం అధికంగా ఉంటుందని అందువల్ల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని కొందరు ఆశిస్తుండగా కూటమిలో బిజెపి చేరిక వల్ల డిజిపి స్థాయి అధికారిని అధికార పార్టీ కొమ్ము గాస్తున్న ఉద్యోగులను సమర్థవంతంగా కట్టడి చేయడం వలన తెలుగుదేశం పార్టీకి విజయ అవకాశాలు మెరుగయ్యాయని అంతేకాకుండా పోస్టల్ బ్యాలెట్ నుంచి సార్వత్రిక ఎన్నికల వరకు భారీ స్థాయిలో పోలింగ్ శాతం నమోదు కావడం అనేది అధికార వైసిపి పై ప్రజలకు ఉన్న వ్యతిరేకత అంటూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఈ అంశంలో అధిక సంఖ్యలో పెద్ద మొత్తంలో బెట్టింగులు జరుగుతున్నాయి

# విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా ఉండాలి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్  పోరుమామిళ్లలోని స్థానిక హెూలీ రోసరీ స్కూల్ నందు కడప డయాసిస్ ప్రొక్రేటరీ కంది చెట్ల దేవదాస్ సమావేశం నిరహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్గదర్శకంగా ఉండి నూతన సిలబస్ విధానంలో వచ్చేటువంటి మార్పులను అనుగుణంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనను బోధించాలన్నారు. ముఖ్యంగా చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఉపాధ్యాయులే కాకుండా ఇంటిదగ్గర తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెూలీ రోసరీ ప్రిన్సిపల్ స గిలి. జయపాల్, ప్రొఫెసర్. డాక్టర్ భార్గవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు  తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

## ఎంపీడీవో భాను ప్రసాద్ ఆదేశం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పంచాయతీలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని  పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో భాను ప్రసాద్  ఆదేశించారు. మంగళవారం తట్టివారిపల్లి, దుబ్బిగానిపల్లి, పోతపోలు గ్రామ సచివాలయాలను ఆయన సందర్శించారు.ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులతో గ్రామంలో నీటి సమస్య గురించి,అలాగే రాబోవు వర్షాకాలానికి సంబంధించి, గ్రామ పంచాయతీ నందు వున్న అన్ని డ్రైనేజీ కాలువలు పూడికతీత పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా బ్లీచింగ్, సున్నం, దోమల ఆంటీలార్వ రసాయనాలు మొదలైనవి సిద్ధంగా ఉంచుకోవాలని తెలుపడమైంది.మహిళా పోలీసులు అంగన్వాడి సెంటర్లు విజిట్ చేయాలని తెలిపారు.ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ హౌసింగ్ ప్రోగ్రెసుపై దృష్టి సారించాలని కోరారు.అదేవిధంగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.వర్షాకాలం సమీపిస్తున్న వేళ పంచాయతీలలో మెరుగైన పారిశుధ్యానికి కృషి చేయాలన్నారు.

# ఘనంగా నరసింహస్వామి జయంతి ఉత్సవాలు



సుండుపల్లె మేజర్ న్యూస్  సుండుపల్లె,మండల పరిధిలోని బెస్తపల్లెలోని లక్ష్మీ నరసింహస్వామి జయంతి ఉత్సవాలు నిర్వహిం చారు ఆలయ అర్చకులు సుండు పల్లె తెలిపారు. మండలంలోని పెద్దినేని కాలువ గ్రామ పంచా యతీ బేరిపల్లె సమీపంలో నిర్మిం చిన శ్రీ మహాలక్ష్మి సమేత నరసింహస్వామి దేవస్థానంలో  మంగళవారం ఉదయం 9 గంటల నుంచి కల్యాణం కనుల పండువగా నిర్వహి స్తామన్నారు. ఈ కార్య క్రమానికి మండల నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్నట్లు తెలిపారు.

# ఉజ్జయినిలో శ్రీ శ్రీ మహంకాళేశ్వరునికి ప్రత్యేక పూజలు



ప్రొద్దుటూరు  మేజర్ న్యూస్  దేశంలో ప్రముఖ ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మంగళవారం ఉదయం ఉజ్జయినిలో గల శ్రీ శ్రీ మహంకాళేశ్వరుడు దర్శించు కొని, స్వామి సన్నిధిలో వైసిపి అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి  సతీమణి రాచమల్లు రమాదేవి కుమార్తె రాచమల్లు కావ్య తో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు..

# షాజహాన్ బాషాను కలిసిన బలిజ సేవాసమితి నాయకులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలో బెంగళూరు బస్టాండ్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మదనపల్లి నియోజకవర్గం పరిధిలో టిడిపి నాయకులు,మదనపల్లి నియోజకవర్గ ఉమ్మడి పార్టీల తెలుగుదేశం అభ్యర్థి షాజహాన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం మదనపల్లి బలిజ సేవా సమితి నాయకులు షాజహాన్ బాషాను కలసి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి పార్టీల అభ్యర్థులు అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారని,వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఓటింగ్ శాతం అమాంతం పెరిగిందన్నారు.ఇక మదనపల్లి నియోజకవర్గంలో షాజహాన్ బాషా గతంలో ఎన్నడూ లేనంత మెజార్టీతో విజయం సాధిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బలిజ సేవా సమితి అధ్యక్షుడు బిపిఎల్ విజయ్ కుమార్,జనరల్ సెక్రటరీ విజయలక్ష్మి భాస్కర్, కాపునాడు ఉపాధ్యక్షులు ఆంజనేయ కుమార్,బలిజ సంఘ  నాయకులు జంగాల శివరాం రాయల్,బిఎస్ఎస్ కార్యవర్గ సభ్యులు, శ్రీనివాస సూపర్ మార్కెట్ శ్రీనివాసులు,రాజ్ భవన్ రాజా, పెట్రోల్ బంక్ సూర్యనారాయణ,మదన, గాజులు భాను, అలాగే రామానుజన్  యువ నాయకులు సాగర్,వేణు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వేరుశనగ విత్తనకాయల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

## రైతులకు వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ సూచన



మదనపల్లె, మేజర్ న్యూస్ : ఖరీఫ్ – 2024 పంటకాలానికి సంబంధించి వేరు శనగ విత్తనపు కాయలు కోసం రైతులు ఆర్బికే కేంద్రాల్లో బుధవారం నుండి వివరాలు నమోదు చేసుకోవాలని మదన పల్లి మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ తెలిపారు. మంగళవారం అయన మాట్లాడుతూ మదనపల్లి మండలంలో  ఖరీఫ్– 2024 సంవత్సరానికి వేరు శనగ విత్తనపు కాయలు పంపిణీ కొరకు 1753 క్వింటాళ్లని కేటాయించారని వెల్లడించారు. ఇందులో 1680 క్వింటాళ్లు కే– 6 రకం  73 క్వింటాళ్ల లేపాక్షి విత్తనం ఉందన్నారు. ఇప్పటికే మండలంలోని 11 రైతు భరోసా కేంద్రాల పరిధిలో 807 క్వింటాళ్ల కే– 6 రకం వేరుశనగ విత్తనం సరఫరా అయిం దన్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి మండలంలోని అన్ని ఆర్బికే కేంద్రాలలో విత్తనం కొరకు రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం మొదలవుతుందని,కావున రైతులు వివరాలు నమోదు చేసుకోవాలని సూచిం చారు. విత్తనపు కాయలు కావలసిన రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకాలతో వారికి సంబంధించిన రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు. 30 కేజీల కే6 రకం వేరుశనగ బస్తా ధర రూ.1710లు, లేపాక్షి రకం బస్తాధర రూ.1566 చెల్లించాలని తెలిపారు.

# రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి



బద్వేల్ మేజర్ న్యూస్ :  బద్వేల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పీసీసీ అధికార ప్రతినిధి  విజయ్ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అచ్యుత రాజు, ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో కృషిచేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం రాజీవ్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ పరిపాలన చేస్తున్నా రన్నారని బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోనే జరుగుతుందని, జాతి నిర్మాణంలో యువతకు ప్రాధాన్యత ఇవ్వ డంలో ఓటు కనిష్ట వయసు పరిమితిని 18 ఏళ్లకు  తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీ దని, ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అచ్యుత రాజు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అన్వర్, బద్వేల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, కాంగ్రెస్ పార్టీ బద్వేల్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల నరసింహ, రఘురామి రెడ్డి, ఇమామ్ సాబ్, సాంబయ్య, జకరయ్య, శామీర్, బి. కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గుర్రప్ప, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నవారు

# సమస్యల కోసం వచ్చే అర్జీదారులకు నీటి ఇక్కట్లు




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలిలో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు ఒకే దగ్గర ఉండడం ప్రజలకు చాలా సౌకర్యార్థంగా ఉంది ప్రభుత్వ అధికారులు తమ తమ కార్యాలయాలలో మినరల్ వాటర్‌ను ఏర్పాటు చేసుకోవడం తెలిసిన విషయమే కానీ ప్రజల పట్ల అటు మండల అధికారులకు గానీ మండల స్థాయిలో ఉన్న రాజకీయ నాయకులకు గానీ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు గాని ప్రజల పైన ఎలాంటిప్రేమ ఉందో ప్రస్ఫుటంగా అర్థమవుతుంది చిట్వేలి మండలంలో ఇంతకుముందు తాసిల్దా రిగా పనిచేసిన బాబు రాజేంద్రప్రసాద్ చేసిన ప్రయత్నం నేడు నిరుపయోగంగా ఉండడం చూసిన వారందరూ కూడా ఉపయోగంలోకి వస్తే చాలా బాగుంటుందని చర్చించుకుంటున్నారు బాబు రాజేంద్రప్రసాద్ తన మార్కు కార్యక్రమాల ప్రవేశపెట్టి ప్రజలకు అధికారిగా చేయవలసిన పనులు చేస్తూ  ఉపయోగమైన పనులు చేయడంలో ఆయనకు ఆయనే సాటిగా ఉన్నాడు ఇప్పటికైనా ప్రభుత్వ స్థాయి ఉన్నతాధికారులు గాని మండల స్థాయి నాయ కులు గానీ తక్షణమే స్పందించి ప్రజలకు కూడా మంచినీటి వసతిని కల్పిస్తారని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు తమ్ము నీరు త్రాగాలి అంటే.  తరువాత మళ్ళీ బస్టాండ్‌కి వచ్చి అక్కడ వాటర్ బాటిల్ కొనుక్కొని తాగాల్సిన అవసరం వస్తుందని ఇలాంటి పద్ధతి లేకుండా ఆఫీసు సముదాయంలోనే మంచినీటి  వసతి ఏర్పాటు చేయాలని కోరుచున్నారు

# గౌస్‌నగర్‌లో జరిగిన అల్లర్లపై కేసు నమోదు

కడప జిల్లా గౌస్ నగర్‌లో జరిగిన అల్లర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. వైసీపీ, టీడీపీ వర్గీయులకు సంబంధించి 47 మందిపై కేసు నమోదు చేశారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాపై టూటౌన్ పోలీసులు కూడా కేసు నమోదు చేశారు. టీడీపీ పొలిట్ బ్యూర్ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డితో పాటు మరో 24 మంది టీడీపీ కార్యకర్తలపై కేసు నమోదైంది.

# తక్షణమే ఎన్నికల ఖర్చులను చెల్లించాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి బెల్లం మనోహర్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జిల్లా అధికారులు జోక్యం చేసుకొని తక్షణమే ఎన్నికల ఖర్చులను కిందిస్థాయి సిబ్బందికి ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బెల్లం మనోహర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్ నందు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన ప్రతిష్టాత్మకంగా అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలను రెవెన్యూ మరియు పోలీస్ వారు ఇతర వర్గాల వారందరినీ కలుపుకొని విజయవంతంగా నిర్వహించారన్నారు. అందుకు అభినందనలు తెలిపారు. ఎన్నికలు విజయవంతం కావడంలో వీఆర్ఏలు, అంగన్వాడి, ఆశా వర్కర్లు, మున్సిపల్ వర్కర్లు, గ్రీన్ అంబాసిడర్స్ ల పాత్ర ఉందన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తీసుకెళ్లడం, పెట్టడం, మళ్ళీ తేవడం, అక్కడి నుంచి వెహికిల్ లోకి ఎత్తడం, వాటిని ఎన్నికల కౌంటింగ్ కేంద్రానికి తరలించే వరకు వీఆర్ఏల పాత్ర గణనీయమైనదన్నారు. అలాగే ఆశా వర్కర్లు పోలింగ్ బూత్ వద్ద ప్రథమ చికిత్స కోసం పనిచేసిన విధానమన్నారు. అంగన్వాడి సిబ్బందిని సహాయకులుగా ఉపయోగించుకున్నారు, మున్సిపల్ వర్కర్స్, గ్రీన్ అంబాసిడర్స్ లను పోలింగ్ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలకమైన పాత్ర పోషించారన్నారు. అయితే కమలాపురం, కడప, పెద్దమోడియం మరియు జిల్లాలోని మరి కొన్ని మండల కేంద్రాలలోని పని చేస్తా ఉన్న వీఆర్ఏలకు, అంగన్వాడీలకు, ఆశా వర్కర్లకు, మున్సిపల్ వర్కర్స్ కు ఎన్నికల ఖర్చులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. కిందిస్థాయి వారిపై ఉన్నత స్థాయి వారు వారికి శ్రమకు తగిన వేతనం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. వెంటనే జిల్లా అధికారులు జోక్యం చేసుకొని ఎన్నికల సమయంలో కష్టపడినటువంటి సిబ్బందికి తగిన ఖర్చును లేదా వేతనాన్ని ఇప్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు, సిఐటియు విజయ్, సిపిఎం కమిటీ సభ్యులు వినయ్ సీఐటీయూ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఆదాము తదితరులు పాల్గొన్నారు..

# త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

మొదటిపేజీ తరువాయి

సారించి ఇప్పటికే ఆమోదం పొందిన సెల్ఫ్ ఆఫ్ గ్రూప్ పనులను ముమ్మరం చేయాలన్నారు. హౌసింగ్ లో 90 రోజుల పనులు పూర్తయిన వాటికి బిల్లుల చెల్లింపులు వేగవంతం చేయాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా వ్యక్తిగతంగా ఇండ్ల ముందర సోక్ పిట్ ఏర్పాటు చేసుకునేలా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వేసవికాలం దృష్ట్యా విద్యుత్ వినియోగం పెరుగుతుందని డిమాండ్ మేరకు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ఫలితాలు అనంతరం జిల్లాలో శాంతిభద్రతలు అదుపులో ఉండేలా తగిన పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు మండలంలోని రాఘవ రాజు పురం దగ్గర మంగళవారం ఉదయం 11:30 గంటల సమయంలో ముస్త్రేరు దగ్గర ఉన్న హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద హైదరాబాదుకు చెందిన ఫ్యామిలీ తిరుమల యాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న కారు పెట్రోల్ బంకు బయట ఆపి ఉన్న లారీని డికొట్టడం జరిగినది. ఈ ప్రమాదంలో 5మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న జనసేన నాయకులు ముత్యాల కిషోర్, కుమార్, నాగోతు అమర్నాథ్, వారిని గవర్నమెంటు ఆసుపత్రికి తరలించి అక్కడ ప్రథమ చికిత్స చేయించి అక్కడ నుండి అమర హాస్పిటల్ లో నల్లంశెట్టి మహేష్ జరిగిన ప్రమాదాన్ని వివరించగా వెంటనే స్పందించి క్షతగాత్రులు కు అన్నీ ఏర్పాట్లను సమకూర్చుతానని మాటయిచ్చి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.అలాగే క్షతగాత్రులను వెన్నంటి ఉండి అమర ఆసుపత్రి కి తీసుకెళ్లిన రాఘవరాజ పురం బద్రి, చంద్ర గొప్ప మనసును చాటారు. ప్రస్తుతం అందరి ఆరోగ్యం నిలకడగా ఉందని. ప్రమాదం ఏం లేదని అమర హాస్పిటల్ వైద్యుల బృందం తెలియజేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తక్షణం వైద్య సదుపాయం మరియు మెరుగైన వైద్యం కోసం అమర్ హాస్పిటల్ కు పంపిన మరియు రాఘవ రాజు పురం ప్రజలకు గాయపడ్డ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొండెక్కిన కోడి మాంసం ధరలు



వీరబల్లి మేజర్‌న్యూస్: కోడి మాంసానికి గిరాకీ బాగా పెరిగింది కిలో కోడి మాంసం ధర 250 నుంచి 280 వరకు పలుకుతుంది. గతంలో ఎప్పుడు కూడా ఇంత ధరలు లేకపో వడం ఇప్పుడు ఉన్నట్టుండి ఒక్కసారిగా కోడి మాంసం ధరలు భారీ స్థాయిలో పెరగడంతో ఇటు హెటల్ వారు ప్రజలు చికెన్ బిర్యానీ తినే వారు, చికెన్ పకోడా విక్రయించేవారు, కోడి మాంసం ధరలు కొండెక్కాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడి మాంసాన్ని అన్ని రాజకీయ పార్టీ నాయకులు విందుల కోసం భారీగా కొనుగోలు చేయడంతో కోళ్ల నిల్వలు బాగా తగ్గి పోయాయి. ఇంకా ఎన్నికల ఫలితాలు రావడానికి పది రోజులు టైం ఉంది. ఇప్పుడు కూడా ఎన్నికల్లో పనిచేసిన వారంతా నిత్యం పార్టీలు చేసుకుంటూ ఉండడంతో చికెన్ కు డిమాండ్ విపరీతంగా పెరిగింది. మడి కోడి ధర పెరిగిన నేపథ్యంలో సాధారణ పెంపకం దారులు వీటిని పెంచేందుకు ముందుకు రావడం లేదు ఈ రంగం కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లినట్లు కొందరు దుకాణదారులు వాపోతున్నారు దీనికి తోడు ఎన్నికల సందర్భంగా ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో కోడి మాంసంతో భోజనాలు అందించారు ఫారం షెడ్యూల్లో పెంచే కోళ్లు ఒక్కొక్కటి రెండు. రెండు కిలోలు 2.5 కిలోలు బరువు వచ్చిన తర్వాతనే దుకాణాలకు తరలిస్తుంటారు ఎన్నికల కారణంగా వాళ్లకు డిమాండ్ పెరగడంతో ఒకటి పాయింట్ 6 నుంచి 1.8 కిలోల బరువున్న కోళ్లను దుకాణాలకు తరలించారు దీనివల్ల కిరాక్ ఏర్పడింది రాజంపేట నియోజవర్గ పరిధిలో ని పట్టణం, మండల ప్రాంతంలో సుమారు 600 వరకు చికెన్ దుకాణాలు ఉన్నాయి నిత్యం ఒక దుకాణానికి 50 కిలోలు చెప్పిన మాంసం విక్రహిస్తుంటారు ఆదివారం మాత్రం ఒక్కో దుకాణం నుంచి వందల క్వింటాళ్ల మాంసం అమ్ముడుపోతుంది. గిరాకీ పెరగడంతో కొనుగోలుదారులు పెద్దగా ఆసక్తి కనబరిచిన లేదు.

# చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## సి.ఐ రామంజులు



ఖాజీపేట మేజర్‌న్యూస్: జూన్ నెల 4వ తేదీ ఎన్నికల ఫలితాలు నేపథ్యం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఖాజీపేట సిఐ రామంజులు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ సెక్షన్ 144 మరియు పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు రాజకీయ నాయకులు,కార్యకర్తలు ప్రత్యర్థులు ఇండ్ల ముందు, కార్యాలయాల ముందు కానీ, బాణాసంచా పేల్చారాదని తెలిపారు.సివిల్ తగాదాలు ఆసరాగా తీసుకుని ఒకరిపై ఒక్కరు గొడవలు దిగితే వారి ఇరువురిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు బాటిల్స్ లో పెట్రోల్ సరఫరా నిలిపివేయాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు ఇచ్చిందని పెట్రోల్, డీసెల్ వంటి మండే ఫ్యూయల్స్ నిల్వలు కూడా నిషిద్ధంగా పేర్కొన్నారు. అనుమతులు లేని బహిరంగ సభలు,సమావేశాలు,బైక్ ర్యాలీలు ద్విచక్రవాహనలతో స్టంట్స్ వేస్తూ,వాహనం యొక్క సైలెన్సర్ తొలగించి పెద్ద పెద్ద శబ్దాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.ప్రభుత్వ మద్యం షాపుల వద్ద,బహిరంగగాను మద్యం సేవించడం నేరం, అనుమతులు లేకుండా డి.జే సౌండ్స్ ఏర్పాట్లు చేసి వేరే వర్గాలవారిని ఇబ్బందులకు గురి చేస్తే ,పాటలు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకొని,సౌండ్స్ సిస్టం స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ప్రజలను రెచ్చగొట్టే విదంగా వ్యాఖ్యలు చేస్తూ గొడవలు విద్వేషాలకు కారణం అయినటువంటి వారి యొక్క సమాచారం ఎవరైనా ఇస్తే ఆ సమాచారం గొప్యంగా ఉంచబడునని. శాంతి భద్రతల ఎలాంటి భంగం వాటిల్లకుండా ప్రజలు తమవంతుగా సహాయ సహకారాలు అందించాల ని పేర్కొన్నారు.

# మూడు స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసిన మిట్స్ విద్యార్థులు

## అభినందించిన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) కళాశాలలో చదువుతున్న విద్యార్థులు 3 స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ బి.టెక్ చివరి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) చదువుతున్న మొద్దీన్ రషీద్ అహమ్మద్ - (ప్రజ్ఞాశల్ ప్రైవేట్ లిమిటెడ్)ను స్థాపించిండం జరిగిందని ఈ కంపెనీకు ఈ విద్యార్థి డైరెక్టర్ గా వ్యవహరిస్తారని ఆయన అన్నారు.ఈ కంపెనీకు పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం భారతదేశంలోని వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ క్రింద ఒక కేంద్ర ప్రభుత్వ విభాగం (డిపార్టుమెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ - డీపీఐఐటీ) గుర్తింపు ఈ కంపెనీకి లభించిందని ఆయన అన్నారు.ఈ కంపెనీ నందు ఎడ్యుకేషన్ సెక్టారుకు సంబంధించిన ఆన్లైన్ కోర్స్,ఆన్లైన్ ఎగ్జామ్స్,ఆన్లైన్ మెటీరియల్ మొదలైన కార్యచరణలకు సంబంధించిన సాఫ్ట్వేరులు ఈ కంపేనీలో తయారవుతాయని ఆయన అన్నారు.అదేవిధంగా బి.టెక్ మూడవ సంవత్సరము కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) చదువుతున్న దేశాయ్ రోహిత్ రెడ్డి,చిలుకల షణ్మయి రెడ్డిలు (గ్యాంట్రిక్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్)ను స్థాపించారు.ఈ కంపెనీ నందు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రొడెక్టు డెవలప్మెంట్ లు ఇందులో తయారవుతాయని,ఈ కంపెనీకు ఈ విద్యార్థులు డైరెక్టర్లుగా వ్యవహరిస్తారని ఆయన అన్నారు.బి.టెక్ మూడవ సంవత్సరము కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) చదువుతున్న జగన్ మోహన్ రెడ్డి మరియు జి.హేమసాగర్ రెడ్డిలు (క్రియోమైండ్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్) ను స్థాపించారని ఈ కంపెనీకు వీరు డైరెక్టర్లని ఆయన అన్నారు.ఇందులో ఎడ్యుకేషన్ సెక్టారుకు సంబంధించిన ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ సిస్టంను ఇందులో డెవలప్ చేస్తారని ఆయన అన్నారు.ఈ కంపెనీలకు కావలసిన సౌకర్యాలను తమ కళాశాలలో ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.చదువుతున్న సమయంలోనే కంపెనీలు స్థాపించి ఒక వ్యాపారవేత్తలుగా విద్యార్థులు ఎదగడం చాలా గొప్ప విషయమని,ఈ కంపెనీలకు కార్పొరేట్ ఐడెంటిఫికేషన్ నెంబర్ కూడా రావడం గొప్ప విషయమన్నారు.ఈ మూడు కంపెనీలకు ఈ 5 మంది విద్యార్థులు డైరెక్టర్లుగా వ్యవహిస్తున్నారని,ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్,ఐఐసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ అరుళ్ కుమార్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# పుస్తకాలను చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలి

## డాక్టర్ లకిడి జయరాం,




పోరుమామిళ్ల,మేజర్‌న్యూస్:విద్యార్థులు వేసవి సెలవులలో గ్రంథాలయానికి వచ్చి అందుబాటు లోని పుస్తకాలను చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ లకిడి జయరాం అన్నారు. గతవారం రోజులుగా పోరుమామిళ్లలోని గ్రంథాలయము లో జనవిజ్ఞాన వేదిక నాయకులు దాదా పీర్,గురవయ్య లైబ్రేరియన్ అఫ్రిదిల ఆధ్వర్యంలోలో వేసవి విజ్ఞానశిబిరం జరుగుతోంది. మంగళవారం డాక్టర్ లకిడి జయరాం వేసవి విజ్ఞాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. విద్యార్థులు వేసవికాలంలో కుండలో నీరు అధికంగా తాగి డీహైడ్రేషన్ కు గురికాకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. కూల్ డ్రింక్స్ మానుకొని సహజ పానియాలైన మజ్జిగ,టెంకాయ నీరు,నన్నారి షరబత్ ,తాగాలన్నారు. నూడిల్స్, ప్లాస్టిక్ కవర్లలో ఉన్న ఫాస్ట్ ఫుడ్ మానుకొని పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు అధికంగా తీసుకోవాలన్నారు. సెల్ ఫోన్,టీవీలకు దూరంగా ఉంటూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు రంగనాయకులు,మహబూబ్ బాషా, పీర్ భాష,గుడిమె గురయ్య, ఖాజావలి, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ అభివృద్ధిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పాత్ర అమోఘం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కితాబు



మదనపల్లె, మేజర్‌న్యూస్: భారతదేశ అభివృద్ధిలో మహనీయుడు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పాత్ర అమోఘమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కితాబునిచ్చారు.నవ భారత నిర్మాత,యువతకు స్ఫూర్తి ప్రదాత రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మదనపల్లె కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు.స్వర్గీయ రాజీవ్ గాంధీ సమసమాజ స్థాపన కోసం చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రపంచంలో ఎక్కడో పుట్టిన కంప్యూటర్ రంగాన్ని మన దేశానికి పరిచయం చేసి ఎంతో మంది విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకులనేలా చేసింది రాజీవ్ గాంధీనేనని గుర్తు చేశారు.గ్రామాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఎంతగానో కృషి చేశారని,ఐటీ రంగంలో నేడు ఇండియా అగ్రగామిగా ఉందంటే అది రాజీవ్ గాంధీ కృషి ఫలితమేనన్నారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు.రాజీవ్ గాంధీని ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్న దేశం కోసం నిలబడిన వనిత సోనియా గాంధీ అని,తన భర్తను కోల్పోయిన,సుదీర్ఘ కాలం జైలు శిక్షను అనుభవించిన ఉగ్రవాదులకు క్షమాభిక్ష పెట్టిన దయాగుణం కలిగిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు.దేశం కోసం 54 సంవత్సరాల వయస్సులో రాహుల్ గాంధీ పాదయాత్ర చేసిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవలసిన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిమ్మనపల్లె మండల అధ్యక్షులు ముబారక్ ఖాన్,రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు మీనా కుమారి,ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా, ఈ.రవీంద్ర, మహబూబ్ పీర్, నాగరాజు, మహమ్మద్ అలీ,శ్రీనివాసులు, మస్తాన్, సుబ్రహ్మణ్యం రెడ్డి, ద్వారకానాథ్ రెడ్డి, సోను, నిమ్మనపల్లె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష శిక్షణా తరగతుల బకాయిలు వెంటనే చెల్లించాలి

### యుటిఎఫ్ కడప జిల్లా శాఖ డిమాండ్



కడప సిటీ, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష పథకం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు జరిగిన శిక్షణా తరగతులకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు సమగ్ర శిక్ష పథక జిల్లా సంచాలకులు ఎం.అనురాధను కోరారు. మంగళవారం సాయంత్రం కడప నగరంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమగ్ర శిక్ష పథక సంచాలకులు ఎం.అనురాధ ను కలిసి యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పక్షాన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మదనపల్లి కేంద్రంగా 10 విడతలుగా ఒక్కో బ్యాచ్ కు ఆరు రోజులపాటు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు అందరికీ లీడర్షిప్ మేనేజ్మెంట్ పై శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందని, ఆ శిక్షణా తరగతులకు హాజరైన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రవాణా భత్యం నేటికీ చెల్లించలేదని సమగ్ర శిక్ష సంచాలకుల దృష్టికి తెచ్చారు. ఆ బకాయిలను వెంటనే సంబంధిత ఉపాధ్యాయులకు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గత ఏడాది నవంబర్ లో గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఉపాధ్యాయులకు, అంగన్వాడీ కార్యకర్తలకు జరిగిన శిక్షణా తరగతులకు సంబంధించిన బకాయిలు కూడా చెల్లించలేదని వాటిని తక్షణమే చెల్లించాలని కోరారు. సమగ్ర శిక్ష పథకంలో పనిచేస్తున్న సిఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, సమగ్ర శిక్ష పథక ఉద్యోగులందరికీ గత మూడు నెలలుగా జీతాలు చెల్లించడంలేదని, చాలీచాలని జీతాలు పొందుతున్నప్పటికీ, వాటిని కూడా సకాలంలో చెల్లించకపోవడం వలన ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నదని, వెంటనే జీతాల చెల్లింపులో జరుగుతున్న ఆలస్యాన్ని నివారించి వారికి జీతాలు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమగ్ర శిక్ష పథక జిల్లా సంచాలకులు యం.అనురాధ మాట్లాడుతూ సమగ్ర శిక్ష పథకం లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ జీతాలు ఒకటి రెండు రోజుల్లో వారి ఖాతాల్లో జమవుతాయని తెలిపారు. అలాగే శిక్షణా తరగతులకు సంబంధించిన బకాయిల విషయం రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, చంద్ర ఓబుల్ రెడ్డి, మస్తాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులో గెలుపుపై ఎవరి ధీమా వారిదే.

మొదటిపేజీ తరువాయి

పాలనలో సహకార శాఖ మంత్రిగా ఉన్నారు. మాజీ ప్రధానమంత్రులు స్వర్గీయ ఇందిరాగాంధీ, స్వర్గీయ పీవీ నరసింహారావు సహాయ సహకారాలు ఉండేవి అమర్నాథ్ రెడ్డి తర్వాత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అసెంబ్లీ స్పీకర్ గాను చీఫ్ విప్ గాను ఉన్నారు రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు తరువాత కిషోర్ కుమార్ రెడ్డి పార్టీని వదిలి చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు రెండుసార్లు చింతల రామచంద్రారెడ్డి పై పోటీ చేసి ఓటమి పొందారు మూడవసారి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పాఠకులు విశ్లేషిస్తున్నారు. వైసిపి అభ్యర్థి చందల రామచంద్రారెడ్డి తండ్రి చింతల సురేందర్ రెడ్డి టిడిపి ఆవిర్భావంతో ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు ద్వారా పార్టీ టికెట్టుపై శాసనసభ్యునిగా గెలుపొందారు. రామారావు వైద్య పరీక్షల నిమిత్తం విదేశాలకు వెళ్ళినప్పుడు నాదెండ్ల భాస్కరరావు మంత్రివర్గంలో చేరి నెలరోజులు పాటు అప్కారీ శాఖ మంత్రిగా ఉన్నారు ఆయన తర్వాత తనయుడు చింతల రామచంద్రారెడ్డి టిడిపి తరఫున పోటీ చేసి గెలుపొందారు. తరువాత చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్య పార్టీ లోచేరి ఓటమిపాలు పొందారు. తరువాత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహాయ సహకారాలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీలో వైసీపీలో చేరి గెలిచారు ప్రస్తుతం మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. చింతల 8సార్లు పోటీ చేసి ఐదుసార్లు వచ్చేనెల నాలుగో తేదీ ఫలితాలు రానున్నాయి ఓటర్ దేవుడు ఎవరికి వరమిస్తాడు వేచ చూడాల్సిందే.

# బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా ప్రసాద్ గౌడ్



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రసాద్ గౌడ్ నియమి తులయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షులు దుడంరెడ్డి బాబుకు అలాగే రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాన్నారు. తన మీద నమ్మకంతో ఈ బాధ్యత నాకు అప్పగించినందుకు శక్తివంచన లేకుండా బీసీల ను చైతన్య పరచి, బీసీ అభివృద్ధికి తోడ్పడుతానని, అలాగే బీసీలకు ఏ సమస్య వచ్చినా ముందుంటానని తెలియజేశారు బీసీ నాయకులకు రాజకీయ రంగం లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు పార్టీలలో ఉన్న తమ బీసీల సమస్యల పట్ల స్పందించి బీసీ కార్పొరేషన్ లో రావలసిన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు బిసి కార్పొరేషన్ నిధులు హాస్టల్ వసతులు మెరుగు పరచడానికి కృషి చేయాలని కోరారు బీసీ హాస్టల్ల లో వసతులు అధ్వానంగా ఉన్నాయని ఆరోపించారు బీసీ మహిళలకు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా, బీసీ సంక్షేమ సంఘం కడప జిల్లా అధ్యక్షునిగా మీ వెన్నంటి ఉంటూ నడుస్తానని తెలిపారు.

# రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడని కాంగ్రెస్ కమిటీ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. మంగళవారం ఆయన 33వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ 1984-89 కాలంలో భారత ప్రధానిగా రాజీవ్ గాంధీ ఎనలేని సేవలు చేశారన్నారు. యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఓటు పరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారత కోసం కృషి చేశారన్నారు. అలాగే మహాత్మా గాంధీ కళలను సాకారం దిశగా గ్రామ స్వరాజ్యానికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని తెలిపారు. ఎలక్ట్రానిక్, సమాచార విప్లవానికి రాజీవ్ ఆద్యుడని పేర్కొన్నారు. రామకృష్ణ, వేమయ్య, బాబు, అమర్, ఉత్తన్న, మాస్, ఖాసీం, రాజా, సుబ్బరాయుడు, రవి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ట్రెజరీలో ఉన్న పోస్టల్ బ్యాలెట్లు తరలింపు



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయంలో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్ను సంబంధిత ఆర్ ఓ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో పోస్టులు బాలేట్ ను ప్రత్యేక వాహనంలో రాయచోటికి తరలిచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ముఖ్యంగా గత రెండు వారాల క్రితం ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ బాక్సను స్థానిక ఉపకజానా కార్యాలయంలో భద్రపరిచిన విషయం విధితమే ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ప్రత్యేక వాహనంలో పోస్టల్ బ్యాలెట్ బాక్సను భద్రపరిచి రాయచోటి కేంద్రానికి తరలిస్తున్నామని ఆర్ ఓ లీలారాణి మరియు రెవిన్యూ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివరాముడు, ఆర్ఐ రాజశేఖర్, మరియు వీఆర్వోల బృందం పాల్గొన్నారు.

# ఘనంగా నారాపుర వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు

## 144 సెక్షన్ తో ఎలాంటి ఆర్భాటాలు లేకుండా బ్రహ్మోత్సవాలు .. ఆలయం వద్ద దుకాణాలకు .. సందడికి నో పర్మిషన్




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అట్టహాసంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం రాత్రి అంకురార్పణతో అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు మంగళవారం ఉదయం ఆలయ పురోహితులు భక్తుల సమక్షంలో ద్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఉదయం పూట ప్రత్యేక అలంకారాలు రాత్రి సమయంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రతిరోజు ఒక వాహనంపై ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం ఉదయం ధ్వజారోహణం, సాయంత్రం పెద్ద శేషవాహనంపై ఊరేగింపు, బుధవారం ఉదయం చిన్న శేషవాహనంపై రాత్రి హంస వాహనంపై ఊరేగింపు, గురువారం ఉదయం ముత్యపు పందిరిపై రాత్రి సింహవావనంపై ఊరేగింపు, శుక్రవారం ఉదయం కల్పవృక్ష వాహనంపై రాత్రికి హనుమద్వాహనంపై ఊరేగింపు, శనివారం మోహిని అవతారంతో రాత్రికి గరుడ వాహనంపై ఊరేగింపు, ఆదివారం ఉదయం సర్వభూపాల వాహనంపై ఊరేగించి రాత్రికి కళ్యాణం నిర్వహిస్తారని మరియు గజ వాహనంపై ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 27వ తేదీ సోమవారం వెంకటేశ్వర స్వామి వారిని శ్రీదేవి భూదేవి సమేత గా ప్రత్యేకంగా అలంకరించి జమ్మలమడుగు పట్టణంలోని తిరు వీధుల్లో మరియు పట్టణంలోని పురవీధుల్లో స్వామివారికి రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రథోత్సవంలో వేలాది మంది భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారి రథోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. అలాగే రాత్రికి అశ్వ వాహనంపై ఊరేగింపు నిర్వహిస్తారని మంగళవారం సూర్యప్రభ వాహనంపై రాత్రికి చంద్రప్రభ వాహనంపై ఊరేగింపు నిర్వహిస్తారని, బుధవారం చక్రస్నానం నిర్వహించి రాత్రికి ధ్వజారోహణం నిర్వహిస్తారని, 30వ తేదీ గురువారం పుష్పయాగం నిర్వహించి స్వామివారి బ్రహ్మోత్సవాలు పూర్తి చేస్తారని తెలిపారు. కావున భక్తాదులందరూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు నిర్వహించే విశేషాలు మరియు ఉత్సవ సేవలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

### 144 సెక్షన్ తో బ్రహ్మోత్సవాల్లో సందడి వెలవెల ..

మే 13వ తేదీ జరిగిన సార్వత్రిక ఎన్నికల రోజున రాత్రి ఓట్ల ముగింపు సమయంలో జరిగిన ఘర్షణ వల్ల జమ్మలమడుగులో మే 14 వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంది. దీనివల్ల వందలాది మంది పోలీసుల పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బలగాల కనుసన్నల్లో జమ్మలమడుగు నియోజకవర్గం ఉన్నది. ఈనెల 20వ తేదీ నుంచి జమ్మలమడుగు నారాపురం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా జమ్మలమడుగు పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రతి ఏడాదిలాగా ఏడాది బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అంగు ఆర్భాటాలు లేకుండా సందడి లేకుండా దుకాణాలు లేకుండా జాయింట్ విల్లులు, ఉయ్యాలలు వంటివి లేకుండా కనీసం బ్రహ్మోత్సవాల్లు నిర్వహిస్తున్న నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయం చుట్టుపక్కల తిరువీధుల్లో కూడా ఎలాంటి సందడి కనిపించలేదు. ఎన్నికల రోజు జరిగిన ఘర్షణ వల్ల నారాపురం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వెలవెలబోతున్నాయని భక్తులు, ప్రజలు వాపోతున్నారు బ్రహ్మోత్సవాలు అంటే 10 రోజులపాటు అట్టహాసంగా వేలాది మంది భక్తుల నడుమ ఎంతో సందడిగా జరిగేదని ఈ 144 సెక్షన్ వల్ల ప్రస్తుతం బ్రహ్మోత్సవాలలో ఎలాంటి సందడి కనిపించక పోవడంతో నిశ్శబ్దంగా కేవలం దేవాలయంలోనే అర్చకులు పూజారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు.

# మామిడి చెట్లను నరకడం అమానుషం



వేంపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని మారెళ్ళమడక గ్రామంలో మామిడి చెట్లను నరకడం అమానుషమని ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ఆ గ్రామానికి చెందిన బొజ్జ పార్థసారథిరెడ్డి, వాసుదేవరెడ్డి, యోగాంజనేయరెడ్డి లకు సంబంధించిన మామిడి తోటల్లో దాదాపు 120 చెట్లను గుర్తు తెలియని దుండగులు నరికారు. ఈ నేపథ్యంలో తులసిరెడ్డి మామిడి తోటల్లో నరికిన చెట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని విమర్శించారు. దాదాపు రూ. 8 లక్షల మేర నష్టం వాటిల్లిందని, ఇది చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. దుండగులను తక్షణమే గుర్తించి చట్టపరమైన కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి దుర్ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# రాజీవ్ గాంధీ 33 వర్ధంతి కార్యక్రమం



ఖాజీపేట, మేజర్ న్యూస్: భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఖాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఫయాజ్, ఖాసింపీరా, ఎంఎం భాష, శాహుల్, వడల్ మబష, హాజి గౌస్, షాహిద్ తదితరులు పాల్గొని ఆధునిక అర్చిటేక్చర్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ లకు రూపకల్పన చేసిన మహానుభావుడని కొనియాడారు.

# వృద్ధులకు అన్నదానం



కాశీనాయన మేజర్‌న్యూస్: ఎంతో సంపాదించి వృథా ఖర్చులు లక్షలకు లక్షలు చేస్తుంటామని వాటిలో సంతోషం అనేదిఉండదని, ఎవరు లేని, బిడ్డల ప్రేమకోసం ఎదురుచూస్తున్న వారికి మనమే బిడ్డలంగా మారి పెట్టిన అన్నం ముద్దలో ఉన్నసంతోషం మరెక్కడా లేదనిసీనియర్ జర్నలిస్టు పి.గురివిరెడ్డి,, ప్రగతి శ్రీనివాస్,డీసీ యువసేనా అధ్యక్షుడు చాపాటి సాయినారాయణరెడ్డి, కమల్, బాలస్వామి, ఓబయ్య లు పేర్కొన్నారు. కాశీనాయన మండలం అమగంపల్లి దగ్గర లోని బాలమ్మ వృద్ధాశ్రమంలో రాజారమేష్, మూకాంబిక కుమార్తె చరణ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహించా రు.ఈసందర్భంగా వారు మాట్లాడు తూ ప్రస్తుత సమాజంలో తల్లిదం డ్రులు పట్ల బిడ్డలు ప్రేమ ఆప్యాయ తలు చూపించి ఆదరించాలన్నారు. అలాకాకుండా నిర్దాక్షిణ్యంగా రోడ్డుపై వదిలివేసి వారి చివరికోరికలు, ఆశలు వమ్ము చేయవద్దన్నారు. చరణ్య నిండునూరేళ్ళు కలకాలం ఆయురా రోగ్యాలతో ఉండాలని వృద్ధులు దీవించారు. ఈకార్యక్రమంలో బాలమ్మ వృద్ధాశ్రమం నిర్వహక్కులు థెరిసా, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన మామిడి దిగుబడి

మొదటిపేజీ తరువాయి

కాసిన అరొకర మామిడి కాయలు సైజు రాక గిటక బారి పోయాయి. 10 శాతం కూడ పంట దిగుబడి రాలేదు. ప్రతి ఏటా దాదాపుగా రూ.150 కోట్ల నుండి రూ.200 కోట్లు వరకు వ్యాపారం జరిగేది. ఈసారి ఇందులో కనీసం రూ.50 కోట్లు కూడ జరిగే పరిస్థితులు లేవు. ప్రతి ఏటా కోట్ల రూపాయలు విలువైన మామిడి పంట అన్నమయ్య జిల్లా నుండి మహరాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. ప్రతి ఏడాది వ్యాపారస్తులు ఇక్కడే మకాం వేసి మామిడి రైతులకు ముందుగానే సాగు ఖర్చులకు అడ్వాన్సులుఇచ్చి కాయలు కొను గోలుచేసి నాలుగు నెలల పాటు ఎగుమతులు చేస్తుంటారు. ప్రస్తుతం పంట దిగుబడి 10 శాతానికి పడి పోవడంతో ఆ వ్యాపారులు ఇటువైపు రావడం లేదు. దీంతో మామిడి వ్యాపారం కుప్ప కూలి పోయింది. ఇతర పంటలు సాగు చేయలేక మామిడి పంటను నమ్ముకున్న రైతన్నకు నిరాశే మిగిలింది. వాటు పెట్టిన పెట్టుబడులుకూడ వచ్చే పరిస్థితులు కావరావడం లేదు. ఈసారి వాతావరణంలో వచ్చిన మార్పులతో దిగుబడి తగ్గిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

### ధరలు వున్నా దిగుబడి తగ్గిన మామిడి

వాతావరణ పరిస్థితులు ప్రభావం వల్ల మామిడి పంట గత ఏడాది 30 శాతం వుంటే ఈ ఏడాది కనీసం 10 శాతం పంట కూడ దిగుబడి, మేలు రకం మామిడి రాలేదు. ఎకరాకు రూ. 50 వేలుమందులను పిచికారి చేసిఏడాది పొడవునా దుక్కులు దున్ని ఎరువులు వేసి దిగుబడి వస్తుందన్న ఆశపడ్డ రైతులకు నిరాశే మిగిలింది. మార్చి నెల నుంచి జులై వరకు మామిడి వ్యాపారాన్ని కొనసాగిస్తారు. ఈ సారి మే చివరి వారంలోనే వ్యాపారం ముగిసే అవకాశాలు వున్నాయి. దీంతో వ్యాపారులు పంట ఎక్కువగా వున్న తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల, వరంగల్ , కరీంనగర్, ప్రాంతాలకు వెలుతున్నారు. విజయవాడలో పంట నాణ్యత లేదని వ్యాపారులు పోవడం లేదు తోతాపూరి మామిడి టన్నురూ.17 వేలు నుండి రూ.20వేలు, బేనిషా టన్ను రూ.40 వేలు నుండి రూ.50 వేలు, పులిహెూర రూ.20 వేలు నుండి రూ.25 వేలు, రుమాణి టన్ను రూ.20 వేలు, ఖాదర్ టన్ను రూ.40 వేలు, హిమాన్ పసందు రూ.50 వేలు పలుకుతున్నాయి. దిగుబడి తక్కువ కావడంతో ధరలు పెరిగినా రైతన్నకు లాభం లేక పోతోంది. ప్రతి ఏడాది అతివృష్టి, అనావృష్టితో రైతన్న కోలుకోలేని విధంగా దెబ్బతినడం పరిపాటిగా మారింది.



### పది శాతం కూడా పంట రాలేదు

రైల్వేకోడూరు కు చెందిన మామిడి రైతు దశరథ రాజు మాట్లాడుతూ ఈ ఏడాది పది శాతం కూడ పంట దిగుబడి రాలేదన్నారు. దేశంలో ఇతర ప్రాంతాల్లో మామిడి దిగుబడి ఎక్కువగా రావడం, మన ప్రాంతంలో వాతావరణ పరిస్థితుల వల్ల తక్కువ దిగుబడి వల్ల రైతులు నష్టపోయారన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు.

### తీవ్రంగా నష్టపోతున్నాం

పెద్దరాజు పల్లి కి చెందిన మామిడి రైతు విజయ్ వర్మ మాట్లాడుతూ ప్రతి ఏడాది వాతావరణ పరిస్థితుల వల్ల తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. కాయలు ఎక్కువ దిగుబడి వున్నప్పుడు ధరలు వుండవి,, కాయలు లేనప్పుడు ధరలు ఎక్కువగా వున్నా ప్రయోజనం లేక పోతోందన్నారు.